

## వాడవాడలా వందేమాతరం

150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతరం గీతం - ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గీతాలాపన


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 8 నవంబర్ 2025 | ■ 11 పేజీలు


## భ్రూణ హత్యల నివారణపై
# సర్కారు దృష్టి

7లో

- ప్రత్యేక కార్యచరణ అమలు
- ఆదిలాబాద్ జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోంలపై నిఘా
- తనిఖీలు చేసినా ప్రైవేటు ఆస్పత్రుల్లో జోరుగా లింగ నిర్ధారణ పరీక్షలు
- నిరూపణ అయితే వైద్య సిబ్బంది జైలుకే
- ప్రైవేట్ ఆస్పత్రుల్లో అబార్షన్లు చేస్తూ డబ్బులు గుంజుతున్న కొంత మంది వైద్యులు





ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రత్యేక ప్రతినిధి

ఆడ, మగ ఇద్దరూ సమానమేననే భావన ఇంకా సమాజంలో నాటుకుపోవాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. సాంఘిక కట్టుబాట్లు, వరకట్న దురాచారం, శారీరక, మానసిక వేధింపుల వంటి వాటితో ఆడపిల్లలకు జన్మనివ్వాలంటేనే మహిళలు వెనుకాడుతున్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల బలహీనతను కొందరు డాక్టర్లు ఆధారంగా చేసుకొని పుట్టబోయేది ఆడబిడ్డ అయితే అబార్షన్లు చేస్తున్నారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోమ్‌లపై నిఘా వేసింది. ఇందులో భాగంగానే స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోమ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఆదిలాబాద్ జిల్లాలోని కొంత మంది ప్రైటు వైద్యులు ఆస్పత్రుల్లో యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇదే కాకుండా తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల బలహీనతను ఆసరా చేసుకొని కొందరు డాక్టర్లు అబార్షన్లు చేస్తూ డబ్బులు గుంజుతున్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

### అడెల్లి నూతన ఆలయంలో
## కొలువైన పోచమ్మ

- వేకువజాము నుంచే ఆలయంలో వేదపండితుల ప్రత్యేక పూజలు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం ■ నాలుగు రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు
- అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు ■ భక్తులకు మహా అన్నదానం



అడెల్లి పోచమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. రూ.6.6 కోట్లతో నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన చేపట్టగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావు, విట్టల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తదితర ప్రముఖులు హాజరై.. ఉదయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన వేడుకల్లో భాగంగా చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమర్పించారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

వివరాలు 2లో



కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి ఎర్రగడ్డలో ప్రచారం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి





## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ హాకీ ఇండియా లోగో ఆవిష్కరణ

దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం 'హాకీ ఇండియా శతాబ్ది లోగో'ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అన్నారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు
# పటిష్ట చర్యలు చేపట్టాలి

- విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లతో పాటు పోషకాహారం, మహువా లడ్డూలు పంపిణీ చేయాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ నిర్వహించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** జిల్లాలో విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ, పాఠశాల హాజరు పెంపు దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన, శానిటరీ ప్యాడ్ల పంపిణీ, మహువా లడ్డూల సరఫరా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యౌవన దశలో ఉన్న బాలికలకు మెన్స్ట్రువల్ హైజీన్‌పై సరైన అవగాహన కలిగితే వారు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని పాఠశాలలకు నిరంతరంగా హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయడం, హైజీన్ విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులకు మందులు, పోషకాహారంగా మహువా లడ్డూలు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 100 శాతం హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించాలని, జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్యులు హెల్త్ చెకప్‌లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదనంగా, ప్రతి నెలా విద్యార్థినుల ఆరోగ్య స్థితిపై సమీక్షలు నిర్వహించి, ప్రతి విద్యార్థిని యొక్క హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ చర్యలతో బాలికలలో ఆరోగ్య చైతన్యం పెంపొందడమే కాకుండా విద్యా హాజరు శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యా, వైద్య శాఖల సమన్వయంతో అమలవుతున్న చర్యలు విద్యార్థినుల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరుస్తూ, హాజరు శాతం పెంచుతాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోనీ ఛాబ్రా, డీఎంహెచ్‌ఓ డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పాఠశాల హెడ్‌మాస్టర్లు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.





## ఫీజు రీయింబర్స్‌మెంట్
# విడుదల చేయాలి

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్ అన్నారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని స్థానిక వినాయక చౌక్ లో రాస్తారోకో చేపట్టారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. ఈ సందర్భంగా ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్ మాట్లాడుతూ... స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది విద్యార్థుల హక్కు అని, ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని, దిన్ని పాలకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వినర్ నిఖిల్, ఆదిత్య, రాజ్, కిరణ్, పృథ్వి, సాయి, రంజిత్, వరుణ్, శ్రీధర్, వర్ధన్, విగ్నేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపు నవీన్ యాదవ్‌దే

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి ఎర్రగడ్డలో ప్రచారం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**ఖానాపూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎర్రగడ్డలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. అక్కడ యువకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర పార్టీల్లాగా మతాలు, కులాల పేర్లు చెప్పి తాము ఓట్లు అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ప్రజలు ఓట్లు వేస్తారన్నారు. ఓటర్లను కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు. ప్రజలు ముందే ఫిక్స్ అయ్యారని, కాం గ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 25 వేల పైచిలుకు ఓట్ల



మెజార్టీతో కాం గ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. కాంగ్రెస్‌కు ప్రజల నుం చి వస్తున్న ఆదరణ చూడలేకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని వారు ప్రశ్నించారు. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు నవీన్ యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

**కెరమెరి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** గంజాయి మొక్కలను ఎవరైనా పంట చేనులో సాగు చేసినట్టయితే కఠిన చర్యలు ఉంటాయని కరిమెరి ఎస్ఐ మధుకర్ హెచ్చరించారు. ఎస్ఐ మధుకర్ వెల్లడించిన వివరాల ప్రకారంమండలంలోని పరంధోళి గ్రామానికి చెందిన గాయక్ వాడ్ శివాజీ తన పొలంలో పత్తి పంటతో పాటు గంజాయి కూడా సాగు చేస్తున్నట్టు సమాచారం వచ్చింది. వెళ్లి సోదాలు నిర్వహించగా 28 గంజాయి మొక్కలు లభ్యం అయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకొని అతనిపై నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.





## సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని
# ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**కాగజ్‌నగర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** కొమరం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నూతన పరిశ్రమ స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సీపీఐ(ఎం) నాయకులు కలెక్టర్ వెంకటేష్ దోత్రె కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుశన్న రాజన్న మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లో గత నాలుగు దశాబ్దాల క్రితం సర్ సిల్క్ మిల్లు మూతపడిందని.. ఈ మిల్లు మూసివేతతో అప్పట్లో సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని తెలిపారు. ప్రస్తుతం ఈ మిల్లు స్థలాన్ని ఈ వేలం వేయనున్నట్లు అఫిషియల్ లిక్విడేటర్, ప్రతినిధులు కాగజ్‌నగర్‌లోని పలు చోట్ల బ్యానర్లు కట్టారు. పలు పత్రికలలో వార్తలు కూడా వచ్చాయి. ఈ మిల్లు స్థలాన్ని వేలం వేస్తే ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి వారి వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉందని.. ఈ స్థలాన్ని ప్రభుత్వమే అఫిషియల్ లిక్విడేటర్ నుంచి కొనుగోలు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వం ఈ స్థలాన్ని కొనుగోలు చేసి ఇక్కడ ఒక పరిశ్రమ స్థాపిస్తే కాగజ్ నగర్ పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించినట్లవుతుంది. అలాగే పిల్లల ఆట స్థలానికి గ్రౌండ్‌కు ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతుంది. ఇదే సమయంలో పలుసార్లు ఎన్నికల సమయంలో స్థానిక నాయకులు మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలంలో నూతన పరిశ్రమ స్థాపించేందుకు కృషి చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని హామీలు కూడా ఇచ్చారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తేవాలన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ మిల్లు స్థలం ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఇక్కడ నూతన పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆనంద్, దినకర్ పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం "హాకీ ఇండియా శతాబ్ది లోగో"ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోనూ హాకీ క్రీడలో పలువురు



జాతీయస్థాయిలో ప్రతిభ చాటినట్లు గుర్తుచేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏ టి డి ఓ నిహారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# యావత్ భారతాన్ని ఏకం చేసిన 'వందేమాతరం'

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బొలెరో బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**భీమిని, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఎదురెదురుగా వస్తున్న బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా భీమిని మండలం, రాంపూర్ గ్రామం రైతు వేదిక సమీపంలో ప్రమాదం జరిగింది. తాండూరు మండలం గోపాల్ నగర్ గ్రామానికి చెందిన గజ్జల నారాయణ(52), కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఇస్గాం గ్రామానికి చెందిన కృష్ణ సర్కార్(27) భీమిని మండలం మల్లిడి గ్రామంలో మేషన్ పని నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా వెంకటాపూర్ నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేయడంతో ఇద్దరినీ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మంచిర్యాల ఆస్పత్రికి తరలించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. 108 ఈఎంటి సారయ్య తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ సర్కార్ అనే వ్యక్తి మోకాలు చిప్పకు తీవ్రంగా గాయమై అధికంగా రక్తస్రావం అయ్యిందన్నారు. నారాయణ అనే వ్యక్తికి మోచేతి భాగంలో గాయమైందన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బొలెరో, బైక్‌ను స్టేషన్‌కు తరలించారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాజన్న**

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కుల దురహంకార హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కోరారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కుషన రాజన్న మాట్లాడుతూ... శ్రావణి హత్య జరిగి 20 రోజులు అవుతున్నప్పటికీ ఆమె కుటుంబాన్ని జిల్లా అధికారులు ఇప్పటి వరకు పరామర్శించలేదన్నారు. వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఎకరాల భూమి, 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్. జిల్లా కమిటీ సభ్యులు ముంజం. ఆనంద్ కుమార్. గేడం. టికానంద్ పాల్గొన్నారు.





**ఇంద్రవెల్లి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకొని, చదువునే ఆయుధంగా చేసుకొని కలలను సాకారం చేసుకోవాలని హెల్ప్ వీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంబ్లే అతీశ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-1 లోని అంబేద్కర్ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్ప్ వీల్ ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, గిర్మిట్, ఏరేసర్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తొలిసారిగా పాఠశాలలో చేరినందుకు నవంబర్ 7న విద్యార్థి దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. సమాజంలో గొప్ప స్థాయిలో ఉండాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జాదవ్ గోవింద్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షుడు సావంత్ రాజవర్ధన్, దళిత సంఘాల నాయకులు వాగ్మారే శుద్ధోధన్, పరత్వాగ్ దత్త, హెల్ప్ వీల్ ఫౌండేషన్ సభ్యులు జాందాడే బాలాజీ, సంతోశ్, ఆరిఫ్, గణేశ్ పాల్గొన్నారు.




# ప్రజారాజ్యం యువతకు అండగా ఉంటుంది

**లక్షెట్టిపేట, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రజా రాజ్యం పార్టీ యువతకు అండగా ఉంటుంది అని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు, మేధావులు, ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు, యువత ప్రజారాజ్యం పార్టీలో చేరేందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. 2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్‌లు పాల్గొన్నారు.

# 'వందేమాతరం' ప్రజల భవిష్యత్‌కు భరోసా



- వందే మాతరం గీతం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపన
- జాతీయ గేయం దేశభక్తికి ప్రతీక
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జాతీయ గేయం 'వందే మాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వందే మాతరం" భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వాలంతం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు. మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో సామూహిక వందేమాతరం గేయాలాపన

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు**





**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకించంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07 న జాతీయ గేయం 'వందేమాతరం' రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్ఫూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ కార్యాలయంలో గీతాలాపన

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం 150 వసంతాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వందేమాతరాన్ని రచించిన చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలవేసి వందేమాతర గీతాలాపన నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయ్యనార్ భూమయ్య, రాజేశ్వర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ముథోల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** నర్సాపూర్ మండలం కుంటాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లమాడ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ సట్ల గజ్జరం ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ భాస్కర్, దీక్షిత్ పటేల్ రైతులు పాల్గొన్నారు.

## మద్యం మైకంలో గడ్డి మందు తాగిన వృద్ధుడు

**కాసిపేట, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మంద భీమయ్య (70) మద్యం మైకంలో గడ్డి మందు తాగి, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మంద భీమయ్య భార్య గత 13 ఏళ్ల క్రితం చనిపోగా అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం సాయంత్రం తాగిన మైకంలో తన ఇంటిలో గడ్డి మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని వివరించారు. మృతుడి సోదరడు మంద పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**నార్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అడిషనల్ డీఎంహెచ్ఓ కుడ్మెత మనోహర్ వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రసూతి గది, రికార్డులను పరిశీలిస్తూ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానా లోనే ప్రసవాలు అయ్యేలా గర్భిణులను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి లక్ష్మి, ఆరోగ్య విస్తరణ అధికారి చౌహన్ తులసీదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్, వైద్య సిబ్బంది నాందేవ్, సుశీల, సత్యవ్వ, కైలాస్, ఈశ్వర్, జవహార్ లాల్, గూగుల్, దినేష్, ప్రియాంక తదితరులున్నారు.



## నిజామాబాద్‌లో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ స్థాయి క్రీడలు

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్స్‌లో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ స్థాయి క్రీడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆదిలాబాద్ జోన్, నిజామాబాద్ జోన్‌ల నారాయణ స్కూల్స్ జోనల్ స్థాయి పోటీ కోసం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, జట్టుకృషి, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎన్‌పీఎల్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చామని, నారాయణ పాఠశాలల విద్యార్థులు ఎంతో ప్రతిభను ప్రదర్శించా రని ఆ విద్యా సంస్థ ఏజీఎం శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో అశోక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు శివాజీ, ప్రసాద్, సిబ్బంది అశోక్, స్వాతి, సంగీత, కోఆర్డినేటర్లు రాకేష్, అజీమా, కల్పన, నరేష్, కళ్యాణి, చందన, రజని, కిషోర్, పార్వతి, ప్రభు, స్వర్ణలత, కరణ్ నేతృత్వంలోని క్రీడా బృందం, సాఫ్ట్ స్కిల్స్ బృందం, స్పోర్ట్స్ ఇంచార్జ్ పవన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రదర్శిని క్రీడా ప్రాంగణంలో శుక్రవారం అండర్-14, 17 జిల్లాస్థాయి బాలబాలికల అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ రాజర్షి షా హాజరై, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ వ్యక్తిగత క్రీడ అని, ఇందులో ప్రతిభచాటిన వారే రాణించగలుగుతారన్నారు. ఎస్‌జిఎఫ్. జిల్లా కార్యదర్శి రామేశ్వర్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# నార్నూర్ మండలంలో వందేమాతరం గీత ఆలాపన



**నార్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో శుక్రవారం అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఉద్దేశం, గీతం దేశానికి ఉపయోగపడ్డ తీరును వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎంఈవో పవర్ అనిత, గాదిగూడ ఎంపీ ఓ రమేష్, మాజీ జడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేస్రం హన్మంతరావు, దళిత అవార్డు గ్రహీత కొరల మహేందర్, నాయకులు చౌహాన్ యశ్వంత్ రావు, సుల్తాన్ ఖాన్, హైమద్, మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పాఠాలు చెప్పిన న్యాయమూర్తి

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** ప్రతి రోజు వాద, ప్రతివాదనలు వింటూ తీర్పులు వెలువరించే ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయ మూర్తి కుమార్ వివేక్ శుక్రవారం పాఠాలను బోధించారు. ఆదిలా బాద్ జిల్లా నుంచి ఏపీపీ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయనఅట్రాసిటీ, యాంటీ కరప్షన్ చట్టాలపై బోధన చేశారు. అభ్యర్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)** నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్ డిఇ నాగరాజు తెలిపారు. 33/11 కెవి ఆదర్శనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు నిర్మించనున్నటువంటి 33 కెవి టవర్ లైన్ పనుల దృష్ట్యా ఆదర్శనగర్, ఈద్గాం, గాయత్రి పురం, సిద్దాపూర్, రాంనగర్, భాగ్యనగర్ మదీనా కాలనీ, మౌలానా ఆజాద్ నగర్, ఇరిగేషన్ ఆఫీస్, వెటర్నరీ హాస్పిటల్, సోఫీ నగర్, మహమ్మదీయ మజీద్, విద్యానగర్, మంచిర్యాల్ క్రాస్ రోడ్ ఏరియాలో సరఫరా నిలిచిపోతుందన్నారు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడును కావున వినియోగదారులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాం.



## రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సోయాబీన్ పంట కొనుగోలులో అధికారులు పంట రంగు మారిందని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ జాగృతి నాయకుడు వేణుగోపాల్, బీజేపీ నాయకురాలు సుహాసిని రెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి సమస్యను వివరించారు. అధికారులు పంటను ప్రైవేటుకు అమ్ముకోవాలని రైతులకు సూచించడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం తన నివాసం వద్ద ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు, నిర్మాణ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం ఉండదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్లులు వస్తాయని పనులను త్వరగా ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**తలమడుగు, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల ఎస్సై రాధిక అన్నారు. శుక్రవారం మండలంలోని సాయి లింగి కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాధిక మాట్లాడుతూ... ప్రస్తుత స్మార్ట్ ఫోన్లు రావడం వల్ల సైబర్ నేరాలు ఎక్కువ అయ్యారని, అలాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతే కాకుండా ఆడపిల్లలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు భయపడకుండా ఇలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఆడపిల్లలు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీ ప్రిన్సిపాల్ అర్చన, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్‌లోని సిబ్బందికి అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లోని రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ డివిజన్ లోని ఐసిడిఎస్, వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఎఫ్పి రీ-ఓరియంటేషన్ శిక్షణ తరగతులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూనిసెఫ్ హైదరాబాద్ బృందం జిల్లా కన్సల్టెంట్ బాలాజీ లతో కలిసి



హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ... శిశు, మాతృ పోషణ, ఐవైసిఎఫ్ మార్గదర్శకాలు, పోషకాహార లోప నివారణ చర్యలు, పిల్లల పోషకాభివృద్ధి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత, వయసుకు అనుగుణమైన ఆహారం, సూక్ష్మ పోషకాలు, పిల్లల వృద్ధి పర్యవేక్షణపై నిపుణుల ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్ష్యాలను సాధించాలని, మాతా శిశు సంక్షేమం దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు ప్రవీణ్, నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో జోనల్ క్రీడలు

**సోన్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సోన్‌మండలంలోని లెఫ్ట్ పోచంపాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడ పోటీలు రెండవ రోజున శుక్రవారం వివిధ జిల్లాల క్రీడాకారులు క్రీడలను ఆడారు. ఈ క్రీడలను స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సాయంత్రం సందర్శించి విద్యార్థులు క్రీడలో రాణించాలని పిలుపునిచ్చారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## జిల్లాలోని చిత్తడి నేలలను గుర్తించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని చిత్తడి నేలలను గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దుల గుర్తింపు అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో 160 చిత్తడి నేల ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో బోథ్, బజార్ హత్నూర్, తాంసీ, తలమడుగు, ఇచ్చోడ మండలాల్లోని చిత్తడి నేలలను గుర్తించి, సర్వేతో పాటు గ్రామసభలు నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. సర్వే, గ్రామసభల షెడ్యూల్‌ను కమిటీ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25లోగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్, ఆర్డీఓ స్రవంతి, డీఆర్‌డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రారంభించిన ఎమ్మెల్యే



**ముథోల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని అష్టా గ్రామం నుండి విట్టోలి తండవరకు రూ.3.5 కోట్లతో మంజూరైన బిటి రోడ్డు పనులను శుక్రవారం రాత్రి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. 8 కిలో మీటర్ల బీటీరోడ్డు పనులు జరుగుతే రవాణ ఇబ్బందులు తొలుగుతాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో రోడ్డు మరమ్మత్తులను దశలవారిగా చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే మండలంలోని ఎడ్ బిడ్ తాండా, చింత కుంట తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ లు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ సునీల్ కుమార్, నాయకులు రాజేష్ బాబు కిష్టారెడ్డి, లక్ష్మీనారాయణ, సర్పా గౌడ్ ,విజేష్, సతీష్ రెడ్డి, పుప్పాల రాములు, అజయ్ రెడ్డి, గంగాధర్, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నా కొడుకు మరణానికి మీరే బాధ్యులు.. తల్లి ఆవేదన..!



**ఖానాపూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
తన కుమారుడి మరణానికి మీరే బాధ్యులని.. నా కొడుకుకి టీసీ ఇచ్చి చంపేశారు. మాకు న్యాయం చేయాలని విద్యార్థిని తల్లి తమ బంధువులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడిని అడగటానికి వెళ్లితే.. విద్యావాలంటీర్ భర్త వీడీసీ సభ్యునడినని దౌర్జన్యానికి దిగాడు అని విద్యార్థి తల్లి, బంధువులు ఆరోపించారు. వివరాల్లోకి వెళ్లితే.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామానికి చెందిన చెల్లా గంగామణి కుమారుడు చెల్లా డేవిడ్ రాజు(14) మస్కాపూర్ ప్రభుత్వ బీసీ హాస్టల్ లో ఉంటూ మస్కాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్నాడు. బీసీ హాస్టల్‌లో తోటి విద్యార్థులతో లైంగిక దాడికి పాల్పడ్డాడని నా కొడుకు పై ఆరోపణలు చేస్తూ ప్రధానోపాధ్యాయుడు నరేందర్, హాస్టల్ వార్డెన్ ప్రకాశ్ ఆరా తీశామని.. నా కొడుకు అక్టోబర్ 23న టీసీ ఇచ్చి పంపారని తెలిపింది. దీంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని మరణించిన విద్యార్థి తల్లి వెల్లడించింది. శుక్రవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుడితో నా కొడుక్కు టీసీ ఇచ్చి మీరే చంపేశారు అని.. మాకు న్యాయం చేయాలని విద్యార్థి తల్లి, అతని బంధువులు అడిగేందుకు వెళ్లగా విద్యా వాలంటీర్ భర్త పుప్పాల గజేందర్ ఆడవాళ్లను అని కూడా చూడకుండా దౌర్జన్యానికి పాల్పడ్డాడని వారు ఆరోపించారు. దీంతో విద్యార్థి బంధువులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురుకి సర్ది చెప్పి ఆందోళనను విరమింపజేశారు.

**వార్డెన్ ఫిర్యాదుతో టీసీ ఇచ్చాం :**
**ఇన్ చార్జీ ప్రధానోపాధ్యాయుడు శంకర్**

ఆ విద్యార్థి తోటి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడని.. ఆ విద్యార్థికి టీసీ ఇవ్వాలని బీసీ హాస్టల్ వార్డెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి తల్లిని పిలిచి టీసీ ఇచ్చి పంపించామని శుక్రవారం విద్యార్థి తల్లి, అతని బంధువులు పాఠశాలలోకి చొరబడి దౌర్జన్యానికి పాల్పడ్డారని పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు శంకర్ తెలిపారు.

# ఎరుకల కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఎరుకల కులస్తుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవా రం తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ఆధ్వర్యంలో నస్పూర్‌లోని కలె క్టరేట్ ఎదుట ఒక రోజు దీక్ష చేపట్టారు. అనంతరం పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆదనపు కలెక్టర్ చంద్రయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్య క్షుడు కెమసారం తిరుపతి మాట్లాడుతూ సమాజంలో ఎరుకల కు లస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నరని, వారిని ప్రభుత్వం ఆదు కోవాలన్నారు. పందుల పెంపకం కోసం ప్రతి కుటుంబానికి ఐదెక రాల భూమిని ఇవ్వాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. శాస్త్రీయ




పద్ధతిలో పందుల పెంపకం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం నిర్వహించా లన్నారు. ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జె ట్‌ను కేటాయించాలన్నారు. మున్సిపాలిటీల్లో పంది మాంసం విక్ర యానికి దుకాణాలు ఏర్పాటు చేయించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న యువతకు నూరు శాతం సబ్సిడితో ఆటోలను ఇప్పించాలన్నా రు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెం టనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఉ మ్మడి జిల్లా అధ్యక్షుడు రెవెల్లి ఓదెలు, జిల్లా అ?ధ్యక్షుడు ఉంద్రాల ఎ ల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాధుల మహేష్, జిల్లా వ ర్కిం గ్ ప్రసిడెంట్ ఉంద్రాల రవి, ఉపాధ్యక్షుడు అశోక్, నాయకులు సం తోష్, సభాష్, రవి కుమార్, మహిళ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు పు ష్ప, మహిళా నాయకులు విజయ, రజిత, రాజవ్వ, సత్తవ్వ, కోమల తదితరులు పాల్గొన్నారు.



## జనజాగృతి గీతం-వందేమాతరం

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
భారత జాతి బానిసత్వ విముక్తి జన జాగృతి గీతం వందేమాతరం అని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బంకించంద్ర చటర్జి రచించిన వందేభారత గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక రాజకీయ మార్పు లకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తిం పు భావన, వలస పాలనపై ప్రతిఘటన పె రుగుతున్న ఆ కాలంలో వందే మాతరం, మా తృభూమని, బలం, దైవ జ్ఞానకి ప్రతీకగా మా ర్చిందన్నారు. భారతీయ సమైఖ్యత, ఆత్మ గౌ రవాన్ని పెంపొం దించిందన్నారు. జాతీయ గే యాన్ని గౌరవించేందుకు దేశ భక్తి కృతజ్ఞత కు సమిష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాల్లో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అ న్నారు. ఈ కార్య క్రమంలో అడిషన్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు వామన మూర్తి పాల్గొన్నారు.

## బోథ్ ఎంపీఓగా రాజ్ కుమార్



**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
బోథ్ నూతన ఎంపీఓగా రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల గ్రూప్-2 అధికారిగా రాజకుమార్ తన మొదటి పోస్టింగ్ ఎంపీఓగా బోథ్‌ను ఎంచుకున్నారు. ఇంతకుముందు బోథ్ ఎంపీఓగా భీంపూర్ మండల ఎంపీఓ అతుల్ కుమార్ డిప్యూటేషన్‌పై పని చేసిన విషయం తెలిసిందే. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ రాజ్ కుమార్‌ను సూపరింటెండెంట్‌తో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## వందేమాతర గీతలాపన

**కుభీర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుభీర్ తో పాటు పార్డి(బి), పల్సి సోనారి తదితర గ్రామాల్లో శుక్రవారం150 సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న వందేమాతరం గీతలపానం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వందేమాతర గీతపాలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా ఆయా గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులచే వందేమాతర గీతలాపన సామూహిక గీతలాపన చెప్పట్టడం జరిగింది. అదే విదంగా దేశ భక్తి గీతలను ఆలపించరు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు మండల నాయకులు పంచాయతీ కార్యదర్శిలు విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల డ్యూటీలు తనిఖీ చేయొద్దు




**సిర్పూర్ (టి), నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు డ్యూటీలు తనిఖీ చేయవద్దని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ మహాసభలో ఆమె మాట్లాడా రు. పాఠశాలల పర్యవేక్షణ కోసం ఇప్పటికే మండలానికి ఒక ఎంఈవో, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్, ఎంఎన్‌వోలు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇతర జిల్లాల అధికారులు కూడా ఉన్నారని తెలిపారు. కానీ మళ్లీ పర్యవేక్షణ నిమిత్తమైన ఉపాధ్యాయులను ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లెవల్ లోపల తనిఖీ చేయడానికి కొన్ని టీంలు వేయడం కోసం ఉత్తర్వులు జారీ చేయడం సరైన విధానం కాదన్నారు. దీని ద్వారా ఉపాధ్యాయులు బడికి దూరమై విద్యార్థులకు సరైన బోధన అందదని తెలిపారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు హరీష్, హరీష్‌కుమార్, తరుణ్, సబినా, రమణ, రాము, సందీప్, ప్రమోద్, సెలెస్టినా, ఐశ్వర్య, సాయి ప్రవీణ్, జహీర్, సాబీనా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో భక్తుల రద్దీ

**దండేపల్లి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కార్తీక శుద్ధ చవితి సందర్బంగా దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం వందలాది మంది భక్తులతో తరలివచ్చి కార్తీక పూజలను నిర్వహించారు. ఉదయం గోదావరి నదిలో భక్తులు కార్తీక పుణ్యస్నానాలు ఆచరించి, కుటుంబసమేతంగా భక్తులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి నదిలో కార్తీక దీపాలను వదిలారు. అనంతరం సత్యదేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. వంద లాది మంది భక్తులు కుటుంబ సమేతంగా స్వామి వ్రతాన్ని నోముకొని పూ జలు చేశారు. ప్రధానలయం ధ్వస స్తంబం, రావి చెట్లు వద్ద భక్తులు కార్తీక దీపాలు వెలింగించి పూజలు చేశారు. దీంతో ఆలయం వద్ద భక్తులతో కార్తీక శోభ సంతరించుకుంది.





## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చూసుకోవాలి

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
నవంబర్ 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా, కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. స్పెషల్ లోక్ అదాలత్ లో మైనర్ కేసులు, అంతగా తీవ్రం కానీ లా అండ్ ఆర్డర్ కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించబడ తాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమపై ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ ప్రజల చిన్నచిన్న కేసులు, పెండింగ్ వారెంట్లు, లీగల్ సర్వీసులతో సంబంధిత అంశాలు వేగంగా పరిష్కారమవ్వడం ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం అందించడం లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ స్థాయిలో కేసుల పరిశీలన పూర్తి చేసి, లోక్ అదాలత్‌కు సంబంధించిన వివరాలను సంబంధిత కక్షిదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం



**కాగజ్‌నగర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గం పరిధిలో ఇసుక మాఫియా అక్రమ కార్యకలాపాలు సాగిస్తూ అల్లకల్లోలం సృష్టిస్తుందనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగారు. కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై దృష్టి సారించిన ఉన్నతాధికారులు ఉమ్మడి దర్యాప్తునకు ఆదేశించారు. అక్రమ డంపింగ్‌పై చర్యలు ముఖ్యంగా ధరంపల్లి వాగు నుంచి ఇసుక మాఫియా సభ్యులు ట్రాక్టర్ల ద్వారా భారీగా ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ ఇసుకను బోధంపల్లి-ధరంపల్లి గ్రామాల పరిసరాల్లో భారీ స్థాయిలో డంపింగ్ చేస్తున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సమాచారం మేరకు, మైనింగ్, రెవెన్యూ, మరియు పోలీసు శాఖలకు చెందిన ప్రత్యేక బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ బృందాలు ధరంపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా డంపింగ్ చేసిన ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇసుక విలువ, అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాలో పాలుపంచుకున్న వారిపై, దీని వెనుక ఉన్న మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**సిర్పూర్ (టి), నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ (టీ) మండలంలోని హుడ్కిలి గ్రామానికి చెందిన కిర్మరే దౌలత్ ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన ట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం దాడిచేసి సోదాలు నిర్వహించగా.. 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లభ్యమయ్యాయి. బియ్యం స్వాధీనం చేసుకుని. అతనిపై కేసు నమోదు చేసినట్లు డీటీ పేర్కొన్నారు.



# భ్రూణ హత్యల నివారణపై సర్కారు దృష్టి

## ప్రత్యేక కార్యచరణ అమలు - స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోంలపై నిఘా - నిరూపణ అయితే వైద్య సిబ్బంది జైలుకే..

**(ఆదిలాబాద్ ప్రత్యేక ప్రతినిధి, ప్రభాత సమాచారం)**
ఆడ, మగ.. పుట్టే బిడ్డ ఎవరైనా ఇద్దరూ సమానమే. అయినా కొందరు స్కానింగ్‌ల ద్వారా తమకు పుట్టే బిడ్డలను తెలుసుకుంటూ భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల బలహీనతను ఆసరా చేసుకొని కొందరు డాక్టర్లు అబార్షన్లు చేస్తూ డబ్బులు గుంజుతున్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లా వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోంలపై నిఘా పెట్టింది. లింగనిర్ధారణ జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. నిరంతరం తనిఖీలు చేస్తూ, దవాఖానలను పర్యవేక్షిస్తున్నది. ఆడ, మగ ఇద్దరూ సమానమేననే భావన ఇంకా సమాజంలో నాటుకుపోవాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. సాంఘిక కట్టుబాట్లు, వరకట్న దురాచారం, శారీరక, మానసిక వేధింపుల వంటి వాటితో ఆడపిల్లలకు జన్మనివ్వాలంటేనే మహిళలు వెనుకాడుతున్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల బలహీనతను కొందరు డాక్టర్లు ఆధారంగా చేసుకొని పుట్టబోయేది ఆడబిడ్డ అయితే అబార్షన్లు చేస్తున్నారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోంలపై నిఘా వేసింది. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ రాజర్షి షా సైతం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

### కొనసాగుతున్న భ్రూణ హత్యలు..

ఎన్ని చట్టాలున్నా భ్రూణ హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. రోజు రోజుకూ అమ్మాయిల నిష్పత్తి తగ్గుతూనే ఉంది. అమ్మాయిల సంఖ్యను మెరుగుపరచడానికి ప్రభుత్వం కళాజాత, సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నది. ఆదిలాబాద్ జిల్లా పరిధిలో 33 స్కానింగ్ సెంటర్లకు అనుమతి ఉండగా, ప్రస్తుతం ఇందులో 27 పని చేస్తున్నాయి. వాటిపై నిరంతర పర్యవేక్షణతో పాటు నిఘా వేసింది. లింగనిర్ధారణ పరీక్షలకు సంప్రదించిన వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు తెలియజేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తే వెంటనే సమాచారం అందించాలని కోరుతున్నారు.

### ముందు నుంచే పర్యవేక్షణ...

మహిళ గర్భం దాల్చిన వెంటనే ఆమె పూర్తి వివరాలను వైద్య సిబ్బంది అంగన్‌వాడీ సెం టర్‌లో, స్థానిక పీహెచ్‌సీలో, యూపీహెచ్‌సీలో నమోదు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రీషన్ కిట్, పౌష్టికాహారం వారికి పంపిణీ చేస్తూ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరిస్తున్నారు.

### లింగ ఎంపిక నిషేధ చట్టం..

భ్రూణ హత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం 1994లో ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్(పీఎన్‌డీటీ) అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్ హోమ్‌లు నడుచుకోవాల్సి ఉంటుంది. గర్భిణీకి అవసరాన్ని బట్టి పిండం ఎదుగుదలకు చెందిన పరీక్షలు మాత్రమే చేయాలి, మరే ఇతర పరీక్షలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటారు. గర్భంలోని పిండం ఆడ, మగా అనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో బహిర్గతం చేయరాదు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన మహిళ వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి. ఒక రేడియాలజిస్టు రెండుకు మించి స్కానింగ్ సెంటర్లలో విధులు నిర్వహించకూడదు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పట్టుబడినట్లుయితే సంబంధిత సెంటర్ రిజిస్ట్రేషన్ రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. నిజ నిర్ధారణ జరిగినట్లయితే చట్ట పరిధిలో మూడేళ్లు, అంతకు మించి జైలుశిక్ష, రూ. 10వేలు, అంతకు మించి జరిమానా విధించే అవకాశం ఉంటుంది. స్కానింగ్ సెంటర్లు నిర్వహించిన వైద్య పరీక్షలకు పూర్తి బాధ్యత సెంటర్‌కు అనుసంధానంగా ఉన్న రేడియాలజిస్టుతో పాటు గైనకాలజిస్టులకు కూడా ఉంటుంది. వారిపై కూడా చర్యలు తీసుకుంటారు.

### స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంది..

జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరీక్షిస్తున్నాం. రికార్డుల నిర్వహణ సరిగా లేని వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌వో తెలిపారు.

# సెల్‌ఫోన్ పోయిందా.. సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయండి

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పీఎస్‌లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. నెల రోజుల్లో వివిధ ప్రాంతాల్లో రూ.18లక్షల విలువ చేసే 117ఫోన్లను పోగోట్టుకున్న బాధితులను గుర్తించి, వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జిల్లాలో 1,150ఫోన్లను గుర్తించి అందించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేకుండా ఎవరైనా ఫోన్లు విక్రయించటానికి వస్తే మొబైల్ దుకాణాల వారు, మరమ్మతులు చేసే వారు కొనుగోలు చేయకూడదన్నారు. అలా చేస్తే కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న వారు www.ceir. gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. బాధితులు పోగొటుకున్న ఫోన్లను గుర్తించటానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.







### ఎస్పీఎం ట్రేడ్ యూనియన్

# ఎన్నికలకు అడ్డంకులు

## ఈ నెల 17న విచారణ

**కాగజ్‌నగర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
సిర్పూరు పేపర్ మిల్లు(ఎస్పీఎం)లో ట్రేడ్ యూనియన్ ఎన్నికల ప్రక్రియకు అడ్డంకులు ఏర్పడ్డాయి. యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. యూనియన్ల అర్హతపై అభ్యంతరాలు తెలుపుతూ మేనేజ్‌మెంటు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత నెల 28న ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ రాజేశ్వరి వద్ద ట్రేడ్‌యూనియన్ ఎన్నికల నిర్వహించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎస్పీఎం ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎస్పీఎం యాజమాన్యం మాత్రం హాజరు కాలేదు. డిసెంబరులో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రౌండ్‌టేబుల్ సమావేశంలో స్పష్టంగా తేల్చింది. మిల్లులో ఎంత మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు వారి జాబితా నవంబరు 3లోగా తమకు అందజేయాలని నోటీసును కూడా పంపించింది. కాని యాజమాన్య మాత్రం ట్రేడ్ యనియన్ల అర్హతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు అనిశ్చితి ఏర్పడింది. బిర్లా యాజమాన్యం నుంచి జేకే సంస్థకు మార్పిడి జరిగిన తర్వాత కార్మికులపై పని ఒత్తిడి, స్థానికులకు అవకాశం లేకుండా చేసినట్టు, స్థానికేతరులను విధుల్లోకి తీసుకొని అధిక జీతాలిస్తూ పనులు చేయిస్తున్నట్టు ట్రేడ్ యూనియన్ నాయకులు బాహాటంగా యాజమాన్యం తీరుపై మండి పడుతున్నారు. నిబంధనలకు విరుద్దంగా వేతనం ఒప్పందం చేసినట్టు, ప్రొడక్షన్ బోనస్‌లో కోత విధించినట్టు, సెలవులు 30 నుంచి 26 కుదించఛిం నిర్ణయాలు తేల్చాలని డీసీఎల్‌కు పలువురు ఫిర్యాదు కూడా చేశారు. మిల్లు పునరుద్ధరణ జరిగిన తర్వాత కార్మికులపై పని భారం చేయటం, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన సవరణ కాక పోవడంతో అపార నష్టం జరుగుతున్నట్టు కార్మికులు చెబుతున్నారు.

# పచ్చి ఉల్లిపాయతో ఎన్నో ప్రయోజనాలు



పచ్చి ఉల్లిపాయలు అనేవి కొందరు తింటుంటారు. పూర్వం కొందరు చద్దన్నంతో ఉల్లిపాయలు తినేవారు. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది బిర్యానీతో పచ్చి ఉల్లిపాయలను తింటున్నారు. అయితే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని కొందరు అంటుంటారు. ఎందుకంటే ఉల్లిపాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయల్లోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం కొందరు కేవలం బిర్యానీ, మసాలా కూరలకు మాత్రమే ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే డైలీ ఒక పచ్చి ఉల్లిపాయను తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మరి పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

### గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని క్వెర్సెటిన్ అనే పాలీఫెనాల్ అధిక రక్తపోటు, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

### యాంటీ ఆక్సిడెంట్లు

ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అలెర్జీలను తగ్గించడంతో పాటు ఇన్ఫెక్షన్లు రాకుండా చేస్తాయి. ఎరుపు ఉల్లిపాయల్లో కంటే పసుపు ఉల్లిపాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిలో 11 రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంతో పాటు ఫ్రీ-రాడికల్‌ను కూడా తగ్గిస్తాయి. వీటివల్ల అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

### క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిలోని సేర్విన్స్ ఆర్గానోసల్ఫర్, ఫ్లేవానాల్స్ వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

### తక్కువ కొలెస్ట్రాల్

ఉల్లిపాయలను పచ్చిగా తినడం వల్ల కొలెస్ట్రాల్ పూర్తిగా తగ్గుతుంది. ఇవి ధమనులలో ఉన్న కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది ఉండదు. దీంతో ఊబకాయం వంటి సమస్యల బారిన పడరు. బరువు ఎక్కువగా పెరగకుండా నియంత్రణలో ఉంటుంది. కాబట్టి పచ్చి ఉల్లిపాయలను తినండి. పూర్వం రోజుల్లో పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తినేవారు. అందుకే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఫిట్‌గా ఉండేవారు.

### కళ్లు ఆరోగ్యం

పచ్చి ఉల్లిపాయల వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటారు. ఉల్లిపాయలు క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలతో నిండి ఉంటాయి. ఇవి కళ్లను రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు డైలీ వీటిని తినడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



# రోజుకు రూ. 5.47 కడితే...రూ.40 లక్షల ప్రమాద బీమా

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఒక రోజుకు రూ. 5.47 కట్టడం వల్ల రూ. 40 లక్షల ప్రమాద భీమా పొందవచ్చునని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి బ్రాంచి మేనేజర్ గోసిక స్వామి వెల్లడించారు. శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో ప్రమాదంలో పూర్తి అంగవైకల్యం జరిగి అవయవాలు కోల్పోయినా, పాక్షికంగా అంగవైకల్యం జరిగినా ఈ బీమా వర్తిస్తుందన్నారు. అంతే కాకుండా ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయంలో అంబులెన్స్ చార్జీలు, కుటుంబంలోని ఇద్దరు చిన్న పిల్లలకు విద్యాసాహాయం కోసం కొంత మొత్తం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాద కారణం వల్ల జరిగే ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకు సహాయార్థం కొంత మొత్తం అంత్యక్రియలకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా బ్యాంకు లోన్ ద్వారా ఆస్తి జప్తు కాకుండా కూడా ఈ పాలసీ మిమ్మల్ని కాపాడుతుందన్నారు. ఇది డిజిటల్ పాలసీ, క్లైమ్ సెటిల్మెంట్ సహాయానికి ఇన్సూరెన్స్ అధికారి మీ బ్యాంకులోనే ఉంటాడన్నారు. ప్రతి ఖాతాదారుడు పూర్తి ప్రమాద బీమా రక్షణతో ఆరోగ్య బీమా, వాహన బీమా, వంటి ఎన్నో పథకాలు మీ కుటుంబాన్ని ఆర్థిక రక్షణలో ఉంచుతుందన్నారు.






## వందేమాతరానికి 150 ఏళ్ళు

### వందేమాతర గేయాన్ని ఆలపించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వందేమాతర గేయాన్ని ఆలపించారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు జమాల్, పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, జప ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాతర్ల గణేష్, సుంకరి రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్ గౌడ్ పాల్గొన్నారు.

**నీటిపారుదల శాఖ కార్యాలయంలో వేడుకలు...**



బంకించంద్ర చటర్జీ వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఉద్యోగులందరూ వందేమాతర గీతం ఆలపించడం జరిగింది. మన దేశం వందల సంవత్సరాల పైగా పరాయి పాలనలో ఉండడం స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన, ప్రాణ త్యాగాలు చేసిన నాయకులను గుర్తు చేసుకోవడం జరిగింది. వారి ఆశయాలను ముందు తీసుకెళ్లాలని ఇట్టి కార్యక్రమంలో డి.వెంకట రాజేంద్రప్రసాద్ సూపరింటెంట్ ఇంజనీర్, ఏం.లక్ష్మి డిప్యూటీ సూపరింటెంట్ ఇంజనీర్, టీఎన్జీవోస్ అధ్యక్షులు వెలుమల ప్రభాకర్ మరి ఉద్యోగులందరూ పాల్గొనడం జరిగింది.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**మామడ, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని సదర్ మట్ మినీ బ్యారేజీ వద్ద గురువారం గల్లంతైన యువకుడు మృతదేహం శుక్రవారం లభ్యమైంది. గ్రామానికి చెందిన సిద్ధు(19) చేపల వేట కోసం వెళ్లి కాలుజారి మ్యారేజ్ పై నుంచి గోదావరి నదిలో పడిపోయాడు. దీంతో యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన రాత్రి సమయం కావడంతో గంగ పుత్రులు ఇంటికి తిరిగి వచ్చారు. మరల ఉదయం వెళ్లి చూసేసరికి శవం తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. అందరితోను కలుపుగోలుగా ఉండే యువకుడు ఇలా మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ సంఘటన బ్యారేజీ వద్ద గల 55వ గేటు వద్ద జరగడంతో జగిత్యాల జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



## తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండలాధ్యక్షుడిగా సక్కు



**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
గాదిగూడ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడిగా కోట్నాక్ సక్కు, ఉపాధ్యక్షులుగా సురేష్, మారుతీ, బాపూరావు ఎన్నికయ్యారు. దీంతో ఆదివాసీలు, సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు హామీచ్చారు.

## పార్శిల్ డెలివరీ పేరిట రూ.46వేలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
పార్శిల్ డెలివరీలో ఇబ్బందులు ఉన్నాయంటూ వచ్చిన మెసేజ్ కారణంగా ఓ బాధితుడు రూ.46,408 పోగొట్టుకున్న ఘటన వెలుగు చూసింది. ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. శాంతినగర్లో నివాసం ఉండే మొహ్మద్ బిలాల్ అనే వ్యక్తికి అక్టోబర్ 21న ఇన్ కరెక్ట్ అడ్రస్ అనే మెసేజ్ వచ్చింది. దీన్ని అప్డేట్ చేసుకోవాలని వెబ్ సైట్‌లో ఒక ఎస్ఎంఎస్ రాగా దాన్ని క్లిక్ చేశాడు. అనంతరం అందులో చిరునామా అప్డేట్ చేసి, డెలివరీ ఛార్జీల కింద రూ. పది పంపించాలని సమాచారం రావటంతో అతను క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించాడు. రూ. 25,782 క్రెడిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది కానీ అది ఫెయిల్డ్ అని రావటంతో మళ్లీ క్రెడిట్ కార్డు నంబరు ఎంటర్ చేశాడు. దీంతో మరో సారి అతని ఖాతా నుంచి రూ.20,626 డెబిట్ అయినట్లు సూచించింది. వెంటనే అప్రమత్తమైన బాధితుడు తన బ్యాంకు ఖాతాను బ్లాక్ చేశాడు. ఈ మేరకు శుక్రవారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశామన్నారు.

## నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**కాసిపేట, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
నేటి పోటీ ప్రపంచంలో విద్యకున్న ప్రాముఖ్యతను వయోజనులకు వివరించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి పురుషోత్తం నాయక్ కోరారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల ఉల్లాస్ పై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో సెర్ప్ సీనియర్ సీఆర్పీలు మండల పరిధిలోని గ్రామ సంఘాల ఆఫీస్ బేరర్స్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వయోజన విద్యాశాఖ అధికారితో పాటు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ స్వర్ణలత హాజరై వయోజన విద్యా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అమ్మకు అక్షరమాల అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. శిక్షణలో అందరికీ విద్యా ప్రాధాన్యం, వయోజన విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, నిరక్షరాస్యతతో కలిగే సమస్యలు, మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ, మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి, వయోజన విద్యాశాఖ డీఆర్పీలు కొండు జనార్ధన్, శాంకరి, డీపీఎం స్వర్ణలత, ఏపీఎం రాజ్ కుమార్, సీనియర్ సీఆర్పీలు, సెర్ప్ సిబ్బంది, మండల సమాఖ్య ప్రతినిధులు, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.





### ఇందన్‌పల్లి రేంజ్ కార్యాలయంలో

## వందేమాతర గీతాలాపన

**జన్నారం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి అటవీ రేంజ్ కార్యాలయంలో వందేమాతర గీతాలపన చేశారు. ఎఫ్ఆర్వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. ఎఫ్ఎస్ ఓఎఫ్‌బిఓ అటవీ అధికారులు పాల్గొన్నారు. జన్నారంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం 150 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జన్నారం మండలంలోని స్టేట్ హై స్కూల్, స్టేట్ ఎక్సెన్స్ స్కూల్ స్థానిక పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జన్నారం మండలంలో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు అందరూ ర్యాలీగా వెళ్లి వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష మాట్లాడుతూ మన భారత జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భం ప్రతి భారతీయుడికీ గర్వకారణం అన్నారు. ఈ త్రివర్ణ పతాకం మన దేశ ఐక్యత, త్యాగం, శాంతి, ధైర్యం, గౌరవానికి ప్రతీక అని మన దేశ వీరులు రక్తం చిందించి సాధించిన స్వాతంత్ర్యానికి ఇది గుర్తున్నారు. ప్రతి పౌరుడు ఈ పతాకానికి గౌరవం ఇవ్వడం, దాని విలువను గుర్తించడం మన బాధ్యత. 150 సంవత్సరాల ఈ మహత్తర ప్రయాణం మన దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్యం, జాతీయ ఐక్యతకు ప్రతిబింబం అని తెలియజేశారు. కార్యక్రమంలో స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ప్రిన్సిపాల్స్ షిరీన్ ఖాన్, శ్రీదేవి ఉపాధ్యాయులు కృష్ణ, నాగరాజు, కిరణ్, పి.ఈ.టి సంతోష్, నరేష్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది అలాగే మండలంలోని తాసిల్దార్ ఎంపీడీవో తదితర ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

**బెల్లంపల్లి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష,రూ.12 లక్షల జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీకి చెందిన బోల్లు నవీన్ 2023లో నేరస్థుడు మేడే శ్రవణ్ ఇచ్చిన రూ.10 లక్షల చెక్ బౌన్స్ కావడంతో జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్ బెల్లంపల్లిలో కేసు వేశారున్నారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధించారన్నారు.

# వందేమాతరం దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**
**జాతీయ గీతాన్ని రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా..**
**పాల్గొన్న అధికారులు, యువజన సంఘాల నాయకులు**



**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీ యుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గీతానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవున కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కుమరం భీం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతనిధులతో కలిసి హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో సంతోషంగా ఉందని, స్వాతంత్ర ఉద్యమకాలంలో పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని, దేశ ఐక్యతకు ఈ గీతం నిదర్శనమని అన్నారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడం ద్వారా దేశభక్తిని చాటుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఆరై పెద్దన్న, అంజన్న, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని మహత్మ జ్యోతిబాపూలే విద్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. వందేమాతరం గీతంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెంచికలపేట ఎంపీడీవో కార్యాలయం, పోలీసు స్టేషన్‌తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దహెగాం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. సిర్పూర్(టి) మండ లంలో ఎంపీడీవో, తహసీల్దార్, పోలీసు స్టేషన్‌తో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో వందేమాతర గీతాన్ని ఆలపించారు. వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కోవ లక్ష్మి

**ఆసిఫిబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రచారంలో పాల్గొన్నారు. రహమత్‌నగర్‌లోని కార్మిక నగర్ నుండి హెూం నగర్ వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నియోజకవర్గ అభివృద్ధికి దివంగత నేత మాగంటి గోపీనాథ్ చేసిన కృషిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు.

## నార్నూర్‌లో నేడు కరెంట్ కట్

**నార్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని శుక్రవారం అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ ఓ ప్రకనటలో తెలిపారు. స్థానిక సబ్ స్టేషనులో 33/11 కేవి స్తంభాల మరమ్మతుల కారణంగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కరెంటు నిలిపివేయనున్నామని పేర్కొన్నారు.

## సోలార్ విద్యుత్‌కు నిధులు కేటాయించాలని వినతి

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బాబాపూర్‌లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని సోలార్ విద్యుత్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల స్టడీ సమయంలో రాత్రి వేళల్లో కరెంటు తరచూ పోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, బాలికలు కావడంతో రాత్రి సమయంలో కరెంట్ లేకపోతే భయాందోళన చెందుతున్నారని ప్రిన్సిపాల్ డీసీసీ దృష్టికి



తీసుకువెళ్లారు.సోలార్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

## జోనల్ స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్‌యూ 14, 17 బాలురు, బాలికల నెట్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి మొత్తం 80 మంది విద్యార్థులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన 12 మంది బాలురు, 12 మంది బాలికలు మొత్తం 24 మంది విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్, నెట్ బాల్ జిల్లా అధ్యక్షుడు ఆలీ బిన్ అహ్మద్, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. మల్లేష్, శ్రీ వర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. తిరుపతి, సి.హెచ్. యోగి, రాకేష్, ప్రణీత్, సౌందర్య, వాణి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ వజ్రోత్సవ వేడుకలు

**మందమర్రి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, సత్య గౌడ్ లు మాట్లాడుతూ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 28 అక్టోబర్ 1958లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు వాటి సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని, ముఖ్యంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని అన్నారు.వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కుగా మారిందని అన్నారు. రెండో విడతలో ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్, వైద్యులు డాక్టర్ మడ్డి హర్షిత్, డాక్టర్ హరివీణ లతో పాటు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనాథ్, వేణుగోపాల్, సభ్యులు నర్సయ్య, వీరస్వామి, రాజేష్, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

## పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి: రవీందర్

**నేరడిగొండ, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు పౌష్టికాహారాన్ని తిని ఆరోగ్యంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి పవార్ రవీందర్ అన్నారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని కుమారి జిల్లా పరిషత్ పాఠశాలలో 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మధు సుధన్, గంగాసింగ్, వెంకటరమణ పాల్గొన్నారు.




## మంచిర్యాల డీటీఓగా గోపికృష్ణ

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా రవాణ శాఖ అధికారిగా గోపికృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ వన్ నుంచి నేరుగా మంచిర్యాల జిల్లా డీటీఓగా నియామకం అయ్యారు. డీటీఓ కిష్టయ్య 2024, ఫిబ్రవరి 19న బదిలీపై వెళ్లిన అనంతరం ఇంఛార్జీ డీటీఓగా సంతోష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. 20 నెలల అనంతరం రెగ్యూలర్ డీటీఓగా గోపికృష్ణ విధుల్లో చేరారు. ఎంవీఐలు తుల్సిరాం సంతోష్ కుమార్, కిశోర్ చంద్రా రెడ్డి, రంజిత్‌లతో పాటు ఏఎంవీఐలు ఖాసీం, సాయి లెనిన్, సూర్యతేజలు డీటీఓ గోపికృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.





## టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి

కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి.అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు.టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు.సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.




## రాజమౌళి-మహేష్ మూవీపై అదిరిపోయే అప్డేట్..

దర్శక ధీరుడు రాజమౌళి-మహేష్ బాబు కాంబోలో SSMB29 మూవీ రాబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీపై బిగ్ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ లుక్‌ను రాజమౌళి సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. అయితే దీనికి రాజమౌళి ఓ క్యాప్షన్ కూడా జోడించారు. పృథ్వీతో ఫస్ట్ షాట్ పూర్తి అయిన వెంటనే అతని దగ్గరకు వెళ్లి.. తనకు తెలిసిన మంచి నటుల్లో మీరు ఒకరని చెప్పానని అన్నారు. ఈ సినిమాలో పృథ్వీ పేరు కుంభ అని పెట్టినట్లు తెలిపారు. శక్తివంతమైన, క్రూరమైన విరోధికు ప్రాణం పోయడం సంతృప్తికరమని రాజమౌళి ఈ క్యాప్షన్ ఇచ్చారు.



## గ్యాప్ కవర్ చేస్తుందా?

నేను శైలజ తో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ చైల్డ్ ఆర్టిస్టుగా కూడా పలు సినిమాలు చేశారు. తెలుగు లో చేసిన మొదటి సినిమానే మంచి హిట్ అవడంతో తర్వాత కీర్తికి వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. తక్కువ టైమ్ లోనే తెలుగులోని స్టార్లతో కలిసి నటించిన కీర్తి, మహానటి సినిమాలో సావిత్రిగా నటించి నేషనల్ అవార్డు కూడా అందుకున్నారు.కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీని ప్రేమించి పెళ్లి చేసుకున్న కీర్తి, పెళ్లి తర్వాత కాస్త స్పీడు తగ్గించిందని అందరూ అనుకున్నారు. పెళ్లికి ముందు ఒప్పుకున్న సినిమాలు తప్పించి కొత్త సినిమాలకు సైన్ చేయడం లేదని, పెళ్లైందని కీర్తికి ఆఫర్లు తగ్గాయా లేదా అమ్మడిని మెప్పించే కథలతో డైరెక్టర్లు ఆమెను సంప్రదించడం లేదా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో కీర్తి మళ్లీ వరుసపెట్టి సినిమాలను లైన్ లో పెడుతున్నారు.సౌత్ లో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న కీర్తి సురేష్ ఇప్పుడు పలు భాషల్లో అద్భుతమైన లైనప్ తో ఆడియన్స్‌ను అలరించడానికి రెడీ అవుతున్నారు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి రౌడీ జనార్థన్ అనే రొమాంటిక్ యాక్షన్ మూవీ చేస్తున్న కీర్తి, హిందీలో ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కోసం అక్క అనే పీరియాడికల్ డ్రామాను కూడా చేస్తున్నారు. కోలీవుడ్ లో మిస్కిన్ తో కలిసి ఓ కోర్టు రూమా డ్రామా చేస్తున్న కీర్తి, దాంతో పాటూ రివాల్వర్ రీటా కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటూ మలయాళ యాక్షన్ థ్రిల్లర్ తొట్టంలో కూడా కీర్తి కనిపించనున్నారు. చూస్తుంటే పెళ్లి తర్వాత వచ్చిన గ్యాప్ ను కీర్తి వరుస సినిమాలతో పూరించడానికే ఇలా సాలిడ్ లైనప్ తో రానుందని అనిపిస్తోంది. ఏదేమైనా రానున్న రోజుల్లో కీర్తి నుంచి పలు క్రేజీ ప్రాజెక్టులు రానున్నాయి.

హీరోయిన్ చాందిని చౌదరి సంతాన ప్రాప్తిరస్తు మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తాజాగా ఫొటోలు షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంతాన ప్రాప్తిరస్తు మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న హీరోయిన్ చాందిని చౌదరి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న బ్యూటీ తాజాగా హాట్‌గా ఉన్న ఫొటోలు షేర్ చేసింది. నెట్టింట ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## చాందినీ చౌదరి కిల్లింగ్ లుక్స్









# అడెల్లి నూతన ఆలయంలో కొలువైన పోచమ్మ

- ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు
- ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సారంగాపూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రాచీన దేవాలయాల్లో ఒకటైన అడెల్లి పోచమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. రూ. 6.6 కోట్లతో నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన చేపట్టగా ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాజీ దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావు, జి విట్టల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తదితర ప్రముఖులు హాజరై.. ఉదయం 9:30 నిమిషాలకు నూతన ఆలయాన్ని ప్రారంభించి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన వేడుకల్లో భాగంగా చివరి రోజు నిర్వహించిన వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమర్పించారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భోజాగౌడ్, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**
ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ సంధ్యా రాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, తదితరులున్నారు.









# అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అన్ని మండలాల తహసీల్దార్‌తో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలు, మీ సేవ ధ్రువపత్రాలు, సాదాబైనామా, భూభారతి దరఖాస్తుల పెండింగ్, నూతన మీ సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద పీవీటీజీలకు ఇళ్ల నిర్మాణం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించిన కుటుంబాలకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అర్హత కలిగిన కుటుంబాల నుంచి తహసీల్దార్‌లు దరఖాస్తులు స్వీకరించి సబ్ కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు. జిల్లాలో సుమారు మూడు వేల కుటుంబాలు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందన్నారు.. భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు. మీసేవా కేంద్రాల ద్వారా వివిధ రకాల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిబంధనల ప్రకారం నిర్ణిత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో నూతన మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిఫారసు చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా పీవీటీజీలకు నివాస గృహాలు, ఇందిరమ్మ ఇళ్ల పనులలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పూర్తి చేసే విధంగా దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో చేయూత పెన్షన్ విభాగం ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల బృందానికి వీడ్కోలు

**ఆదిలాబాద్‌లో నేర్చుకోవడానికి, పని చేయడానికి విస్తారమైన అవకాశాలు - కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో పని చేయడానికి, నేర్చుకోవడానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ పకడ్బందీగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాల ల్లో ముఖ హాజరు సిస్టమ్ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ముక్రా (కే) గ్రామం దేశ వ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని, అక్కడి ఇన్నోవేటివ్ ఆలోచనలు ఇతర ప్రాంతాలకు ప్రేరణగా మారుతున్నాయని చెప్పారు. జిల్లా పర్యటనలో చేసిన విలేజ్ స్టడీ అధికారులు భవిష్యత్తు ప్రణాళికల్లో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. అంతకు ముందు శిక్షణ బృందంలోని పలువురు అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో విలువైన అనుభవం పొందినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన సందర్భంగా అధ్యయనం చేసిన అంశాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు ఈ కార్యక్రమంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి పాల్గొన్నారు.

